ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 16.06.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు ఫ్రాన్స్‌లోని పర్యటిస్తారు.

2. స్లోవేకియా ప్రధానమంత్రి రాబర్ట్ ఫికో తో జరిగిన సమావేశం భారత్, స్లోవేకియా స్నేహబంధంలో ప్రత్యేకమైన ఘట్టమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

3. ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద విండ్ ఎనర్జీ మార్కెట్‌గా భారత్ తన స్థానాన్ని బలోపేతం చేసుకుందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.

4. ఈరోజు బీహార్ , కేరళ, మాహె, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

**PM - G7**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు ఫ్రాన్స్ లోని పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా ఎవియాన్ నగరానికి చేరుకో ని జీ- 7 సదస్సులో పాల్గొంటారు. మోదీకి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ స్వాగతం పలు కతారు. ఆ తర్వాత , కొత్త భాగస్వామ్యాల ఏర్పాటు, అంతర్జాతీయ సంఘీభావాన్ని పునర్నిర్మించడం అనే అంశంపై జరిగే సదస్సులో ప్రధానమంత్రి పాల్గొంటారు. ఈ సమావేశంలో జీ-7 దేశాల అధినేతలు, భాగస్వామ్య దేశాల ప్రతినిధులు, ప్రపంచ బ్యాంక్, ఆఫ్రికన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొంటారు.

ఈ సందర్భంగా మోదీ పలు దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరు పుతారు. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ , బ్రిటన్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ , యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌లతో విడివిడిగా సమావేశమవుతారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ఇచ్చే అధికారిక విందుకు మోదీ హాజరవుతారు. ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆహ్వానం మేరకు నరేంద్రమోదీ ఈ పర్యటనకు వచ్చారు. ఈ పర్యటన ఎంతో ఫలప్రదంగా , విస్తృతమైన చర్చలతో సాగుతుందని భావిస్తున్నారు. జీ- 7 సదస్సులో భారతదేశం పాల్గొనడం ఇది 13వ సారి కాగా, మోదీ వరుసగా ఏడోసారి ఈ సదస్సుకు హాజరవుతుండటం విశేషం. ప్రపంచ శాంతి భద్రత, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంతర్జాతీయ సవాళ్లను పరిష్కరించడంలో భారత్ అందిస్తున్న సహకారానికి దక్కుతున్న గుర్తింపునకు ఈ పర్యటన ఒక నిదర్శనం.

NSD

## PM AWARD

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి స్లోవేకియా అత్యున్నత పౌర పురస్కారం ది ఆర్డర్ ఆఫ్ ది వైట్ డబుల్ క్రాస్ , ఫస్ట్ క్లాస్ ను ఆ దేశ అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రిని బహూకరించారు. ఈ ప్రతిష్టాత్మక గౌరవానికి గాను స్లోవేకియా అధ్యక్షుడు , ప్రభుత్వం, అక్కడి ప్రజలకు మోదీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును స్వీకరిస్తూ, 140 కోట్ల మంది భారతీయ ప్రజలకు, భారత్-స్లోవేకియా దేశాల మధ్య ఉన్న దృఢమైన స్నేహ బంధానికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. ఈ పురస్కారం ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న నమ్మకానికి నిదర్శనమని, రాబోయే తరాలు ఈ బంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి స్ఫూర్తినిస్తుందని మోదీ ఆకాంక్షించారు.

NSD

## PM ADDRESS SLOVAKIA

స్లోవేకియా ప్రధానమంత్రి రాబర్ట్ ఫికో తో జరిగిన సమావేశం భారత్, స్లోవేకియా స్నేహబంధంలో ప్రత్యేకమైన ఘట్టమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. భారత్ - ఐరోపా సమాఖ్య

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద చర్చలను ముందుకు తీసుకెళ్లడంలో స్లోవేకియా అందిస్తున్న మద్దతుకు గాను ఆ దేశ ప్రధాని రాబర్ట్ ఫికోకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఇరు దేశాలు తమ సంబంధాలను సమగ్ర భాగస్వామ్య స్థాయికి పెంచాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు.

**బైట్ ... PM-SLOVAKIA-COMPREHENSIVE-PARTNERSHIP**

ఇరు దేశాల భాగస్వామ్యంలో డిజిటల్ సాంకేతికతపై కుదిరిన అవగాహన ఒప్పందం వల్ల డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ , ఆవిష్కరణల ఆధారిత సహకారంలో సరికొత్త అవకాశాలను సృష్టిస్తుందని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ రంగ సహకారం ఇరు దేశాల మధ్య పెరుగుతున్న పరస్పర విశ్వాసానికి , వ్యూహాత్మక ఆలోచనలకు ప్రతిబింబమని ఈ సందర్భంగా నరేంద్రమోదీ పేర్కొన్నారు.

బైట్ ... డిఫెన్స్

ప్రధానమంత్రి నరేంద్రమోదీతో కలిసి సంయుక్త ప్రకటన విడుదల చేసిన సందర్భంగా స్లోవేకియా ప్రధానమంత్రి రాబర్ట్ ఫికో మాట్లాడుతూ... ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారతదేశాన్ని శాశ్వత సభ్యదేశంగా చేర్చుకోవాలని స్పష్టం చేశారు.

NSD

**NADDA-NIPER MEETING**

కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా నిన్న న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ కౌన్సిల్ 3వ సమావేశానికి అధ్యక్షత వహించారు. భారతదేశ ఫార్మాస్యూటికల్ విద్య , పరిశోధన, ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో చేపట్టిన కీలక కార్యక్రమాలను సమీక్షించినట్లు మంత్రి సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. బయో-శక్తి కార్యక్రమం , సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ , పరిశ్రమ-విద్యాసంస్థల సహకారం , పాలనా సంస్కరణలు , అన్ని నైపర్‌లలో

సామర్థ్య విస్తరణ వంటివి ఉన్నాయని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి సంస్థలను నిర్మించేందుకు, అత్యాధునిక పరిశోధనలను ప్రోత్సహించేం దుకు, భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నడ్డా తెలిపారు.

NSD

**PRALHAD JOSHI-WIND TURBINE**

ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద విండ్ ఎనర్జీ మార్కెట్‌గా భారత్ తన స్థానాన్ని బలోపేతం చేసుకుందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. గోవాలో జరిగిన గ్లోబల్ విండ్ డే 2026 జాతీయ సదస్సులో విండ్ టర్బైన్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ పోర్టల్‌ను ప్రారంభించిన అనంతరం జోషి మాట్లాడుతూ... MNRE, IWTMA సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ పోర్టల్ విండ్ ఎనర్జీ సరఫరా క్రమబద్ధీకరించడానికి , ఆత్మనిర్భర్ భారత్ విజన్‌ను ప్రోత్సహించడానికి ఉద్దేశించిన మొదటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్ అని, 2025-26లో భారత్ రికార్డు స్థాయిలో **6.1 GW** పవన విద్యుత్ సామర్థ్యాన్ని జోడించిందని, ఇది గత ఏడాదితో పోలిస్తే 46% వృద్ధి అని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో విండ్ టర్బైన్లు , విడిభాగాల ఎగుమతులు 12,000 కోట్లు దాటాయని పేర్కొన్నారు. కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ నెట్-జీరో కార్బన్ ఉద్గారాల సాధనకు తమ నిబద్ధతను చాటిచెప్పారు.

NSD

**GOYAL-MONACO MINISTER**

కేంద్ర వాణిజ్య , పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఫ్రాన్స్ లో మొనాకో ప్రతినిధులతో సమావేశమయ్యారు. మొనాకో స్టేట్ మంత్రి క్రిస్టోఫ్ మిర్మండ్ , విదేశీ వ్యవహారాలు-సహకార శాఖ మంత్రి ఇసాబెల్లె బెర్రో-అమడేయి , ఆర్థిక శాఖ మంత్రి ఫ్రెడరిక్ కొట్టలోర్డాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని బలోపేతం చేయడం, పెట్టుబడి అవకాశాలను, ఆర్థిక సహకారాన్ని మరింత పటిష్టం చేయడంపై చర్చలు జరిగాయని గోయల్ తన సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. భారత్-మొనాకో ఆర్థిక

బంధాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లేందుకు ఈ చర్చలు ఎంతగానో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

NSD

**RAM TEMPLE DONATION PROBE**

అయోధ్యలోని రామ్ ఆలయంలో విరాళాలు, విలువైన వస్తువుల దుర్వినియోగం ఆరోపణలపై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణను ప్రారంభించింది. లక్నో డివిజనల్ కమిషనర్ విజయ్ విశ్వాస్ పంత్ నేతృత్వంలోని ఈ సిట్‌లో ఐజీ కిరణ్ ఎస్ , ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి నీల్ రతన్ సభ్యులుగా ఉన్నారు. నిన్న అయోధ్య కమిషనర్ , డీఎంతో కలిసి ఆలయ ప్రాంగణాన్ని సందర్శించారు. ఆలయ విరాళాల నిర్వహణలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సిట్‌ను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ప్రాథమిక దశలో ఉన్న ఈ విచారణకు సంబంధించి అధికారులు ఇంకా ఎలాంటి వివరాలను వెల్లడించలేదు. కమిటీ 7 రోజుల్లో ప్రాథమిక నివేదికను , 15 రోజుల్లో తుది నివేదికను సమర్పించాల్సి ఉంటుంది. మరోవైపు, రామ్ ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా అయోధ్యలో ఉన్నారు. విచారణలో ఎలాంటి అలసత్వం ఉండబోదని , సిట్ కోరిన అన్ని రకాల సహకారాన్ని జిల్లా యంత్రాంగం, ఆలయ అధికార యంత్రాంగం అందిస్తాయని స్పష్టం చేశారు.

NSD

**UPSC CSE- RESULTS**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష 2026 ఫలితాలను నిన్న విడుదల చేసింది. మొత్తం వెయ్యికి పైగా ఖాళీల భర్తీ కోసం నిర్వహించిన ఈ ప్రిలిమ్స్ పరీక్షలో మెయిన్స్ పరీక్షకు 13 వేల మందికి పైగా అభ్యర్థులు అర్హత సాధించినట్లు యూపీఎస్సీ ప్రకటించింది. పరీక్షకు సంబంధించిన మార్కులు, కటాఫ్ మార్కులు, అధికారిక కీ వివరాలను తుది ఫలితాలు విడుదల చేసిన తర్వాత కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని

స్పష్టం చేసింది. ప్రిలిమ్స్ పరీక్ష రాసిన అభ్యర్థులు తమ ఫలితాలను యూపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ అయిన upsc.gov.in ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

NSD

**MEETING - NEET UG RE- EXAM**

నీట్ యూజీ పున పరీక్షకు ముందు భద్రత , రవాణా ఏర్పాట్లపై కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థుల సౌకర్యం, భద్రతా ఏర్పాట్లు, పరీక్షా ప్రక్రియ పారదర్శకతపై ప్రత్యేక దృష్టి సారించి , నీట్ యూజీ రీ-ఎగ్జామినేషన్, 2026 కోసం రాష్ట్ర ప్రభుత్వాల సన్నద్ధతను సమీక్షించారు.

NSD

**TRUMP-G7**

ఇరాన్‌తో కీలక ఒప్పందాన్ని ప్రకటించిన తర్వాత , G-7 సదస్సులో పాల్గొనేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫ్రాన్స్ చేరుకున్నారు. వివాదానికి తాత్కాలిక విరామం ఇస్తూ , హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిపిస్తామని ట్రంప్ తెలిపారు. రేపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు.

NSD

**IMD**

ఈరోజు ఈశాన్య భారతం, బీహార్, కేరళ, మాహె, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. నైరుతి రుతుపవనాలు రాబోయే నాలుగు రోజుల్లో మధ్య అరేబియా సముద్రం, మహారాష్ట్ర, కర్ణాటకలోని మిగిలిన ప్రాంతాలు, తెలంగాణ, ఒడిశా, జార్ఖండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాలకు మరింత విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది. ఈరోజు తెలంగాణ , విదర్భ ప్రాంతాలలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఐఎండి వెల్లడించింది.

**SJ :: JAIRAJ MP-II 16.06.2026**
**PM - G7**

Prime Minister Narendra Modi will arrive in Evian, France today on a two day visit to participate in the G7 Summit, in the third leg of his two-nation visit. Upon arrival, French President Emmanuel Macron will formally welcome the Prime Minister. Mr Modi will then participate in a working session of the summit on the theme, "Forging New Partnerships and Rebuilding International Solidarity," along with leaders of G7 countries, partner countries, and representatives of the World Bank and the African Development Bank. On the sidelines of the meeting, the Prime Minister is also scheduled to hold bilateral meetings with the Prime Minister of Canada Mark Carney, the Prime Minister of the United Kingdom Kier Starmer and the President of the United Arab Emirates Sheikh Mohamed bin Zayed Al Nahyan. Later, he will attend a gala dinner hosted by French President Emmanuel Macron.

Prime Minister Narendra Modi is visiting the French city at the invitation of French President Emmanuel Macron, in what is expected to be a highly productive and wide-ranging visit. Notably, this marks India's Thirteenth participation at the G7 summit, and the Prime Minister's seventh consecutive participation. India's regular participation at the G7 Summits reflects the increasing recognition of New Delhi's role and contributions in addressing global challenges related to peace, security, development and environmental sustainability. **A report:**

**(V/C- ANKIT)**

***India's strategic importance for the G7 is increasingly being reflected in concrete economic and technology partnerships. This is evident from the recently concluded India-EU trade agreement, as well as initiatives such as Bharat Innovates in Nice and India's role as the Official AI Partner Country at upcoming VivaTech in Paris. These developments underline how G7 countries are looking at India not only as a major market, but also as a trusted partner in technology, innovation, manufacturing and resilient supply chains. Significantly, many of the priorities identified by the French G7 Presidency, including reducing imbalance, international partnerships and Artificial Intelligence, closely align with India's strengths and interests. ANKIT KUMAR, AKASHVANI NEWS,***

***EVIAN, FRANCE.***
**ANKIT KUMAR/EVIAN/FRANCE/MAIL/0356**

**SJ**
**MP-I 16.06.2026**
**PM AWARD**

President of Slovakia, Peter Pellegrini has conferred Slovakia's highest State honour, "The Order of the White Double Cross, First Class" upon Prime Minister Narendra Modi. Prime Minister expressed his heartfelt gratitude to the President, the Government, and the people of Slovakia for the distinguished honour. Accepting the award, he noted that the honour was a tribute to the 1.4 billion people of India, and to the enduring bonds of friendship between India and Slovakia.

Terming the award as a testament to the warmth, trust, and affection that unite the people of India and Slovakia, Prime Minister hoped that the honour would inspire future generations in both countries to continue nurturing their special friendship.

**<><><>CB/SUPARNA/MAIL/0436/ HRS**
**SKS NP-I**
**15.06.2026**
**NADDA-NIPER MEETING**

Union Health and Family Welfare Minister Jagat Prakash Nadda today chaired the 3rd Meeting of the National Institutes of Pharmaceutical Education and Research (NIPER) Council in New Delhi. In a social media post, the Minister said that he reviewed key initiatives aimed at strengthening India's pharmaceutical education, research and innovation ecosystem, including the BIO-SHAKTI initiative, Centres of Excellence, industry-academia collaboration, governance reforms, and capacity expansion across NIPERs. Mr Nadda also reaffirmed the government's commitment to building world-class institutions, fostering cutting-edge research, and developing a future-ready skilled workforce to support the vision of an Atmanirbhar and globally competitive pharmaceutical sector.<>

**SUPARNA/RISHU/2234 HRS**

**SJ :: JAIRAJ MP-I 16.06.2026**
**PRALHAD JOSHI-WIND TURBINE**

In a major boost to India's renewable energy sector, Union Minister for New and Renewable Energy Pralhad Joshi has launched the Wind Turbine

Supply Chain Management (WT-MARUT) Portal during the Global Wind Day 2026 National Conference in Goa yesterday. The WT-MARUT portal, developed jointly by the Ministry of New and Renewable Energy (MNRE) and the Indian Wind Turbine Manufacturers Association (IWTMA), is the country's first dedicated digital platform aimed at streamlining the wind energy supply chain. The initiative is expected to improve transparency in component sourcing, facilitate easier access to domestic suppliers, and enhance data security, further advancing the government's vision of an Atmanirbhar Bharat.

Addressing the gathering, Joshi highlighted India's rapid growth in the wind energy sector. He noted that the country added a record 6.1 GW of wind power capacity during FY 2025-26, registering a 46 per cent year-on-year increase. With total installed wind energy capacity surpassing 56.1 GW, India has reinforced its position as the world's fourth-largest wind energy market.

The Minister also stated that exports of wind turbines and related components crossed 12,000 crore rupees during the fiscal year, underlining India's growing prominence in the global renewable energy industry.

On the occasion, Union Minister of State for New and Renewable Energy Shripad Naik reaffirmed India's commitment to achieving net-zero carbon emissions through greater adoption of clean energy technologies.

IWTMA Chairman Girish Tanti said India's annual manufacturing capacity of nearly 24 GW provides a strong foundation for achieving 15 GW of annual installations by 2030 and expanding the country's role in the global wind energy supply chain.

<><><>**CB/NIKHIL UPADHYAY/PANAJI/MAIL/0447**

**SKS NP-I 15.06.2026**

**GOYAL-MONACO MINISTER**

Union Commerce and Industry Minister Piyush Goyal today met Monaco’s Minister of State of the Principality, Christophe Mirmand, Minister of Foreign Affairs and Cooperation, Isabelle Berro-Amadei, and Minister of Finance and Economy, Frédéric Cottalorda in France. In a social media post, Mr Goyal said that he held productive discussions on strengthening bilateral trade, exploring investment opportunities, and deepening economic cooperation.<>

**SUPARNA/RISHU/2234 HRS**

**SJ :: JAIRAJ MP-I 16.06.2026**

**MEETING - NEET UG RE- EXAM**

Union Home Secretary Govind Mohan has chaired a high level review meeting on security and logistical readiness ahead of Neet UG re-examination. He reviewed the preparedness of the State Governments for the NEET(UG) Re-examination, 2026 with a special focus on student convenience, security arrangements, and the integrity of the examination process. The Union Home Secretary directed all State Governments, Union Territories and Central agencies to ensure the adherence of the security protocols. States and Union Territories were requested to facilitate smooth travel of students. Chairman, Railway Board assured full cooperation.

During the meeting Secretary, Department of School Education and Literacy, Secretary, Department of Higher Education, Secretary, Department of Posts, DGs of CRPF, CISF, BCAS, and DG, NTA and senior officers from Ministry of Defence and Ministry of Health and Family Welfare were also present.

**<><>NITIKA/SUPARNA/2114 HRS**

**SJ :: JAIRAJ MP-I 16.06.2026**

**RAM TEMPLE DONATION PROBE**

The Special Investigation Team (SIT) constituted for the allegations of misappropriation of donations and valuables at the Ram Temple in Ayodhya begun its probe today. The SIT is headed by Divisional Commissioner of Lucknow Vijay Vishwas Pant with Inspector General of Police Kiran S and Special Secretary, Finance Department Neel Ratan as members. All members reached Ayodhya and started their investigation. They yesterday visited the Ram temple premises along with commissioner and DM of Ayodhya.

The SIT was constituted by state government after allegations surfaced regarding irregularities in the handling of donations and valuables offered at the Ram Temple. Authorities have not yet made any findings public and the probe is at a preliminary stage. The committee was directed to submit a preliminary report in seven days and a final report within 15 days.

One the other hand, Nripendra Mishra, Chairman of the Ram Temple Construction Committee is also in Ayodhya. Talking to media he said that there will not be any laxity in the probe. He said that whatever cooperation the SIT seeks, the district administration as well as Temple administration will provide.

**CB/SUSHIL TIWARI/LUCKNOW/MAIL/0442 HRS**

**SJ :: JAIRAJ MP-I 16.06.2026**

**UPSC CSE- RESULTS**

Union Public Commission Service (UPSC) has declared the result of civil services preliminary examination (CSE) for this year. UPSC informed that this year against more than one thousand vacancies, a total of more than 13 thousand candidates have been shortlisted for the civil services (Main) examination. UPSC also informed candidates that marks, cut off marks and answer key will be uploaded on the commission's website only after the declaration of final result. The candidates can download the Prelims result on the official website of UPSC, upsc.gov.in. The commission said that last year, a total of over 14 thousand candidates were shortlisted for the civil services (Main) examination against one thousand eighty seven vacancies.<>

**CB/SHIVANG/ISHANI/SUPARNA/0440 HRS**

**BS EP-I 15.06.2026**

**EVE IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall over parts of Northeast, Bihar, Kerala, Mahe, Tamil Nadu, Puducherry, and Karaikal tomorrow. IMD said that conditions are favourable for the further advance of the southwest monsoon into more parts of the central Arabian Sea, Maharashtra, the remaining parts of Karnataka, Telangana, Odisha, Jharkhand, Bihar, and parts of Chhattisgarh over the next four to five days. The Met Department has issued an orange color warning for thundersquall conditions in West Rajasthan for tomorrow. It has also predicted thunderstorms accompanied by lightning and gusty winds over Haryana, Chandigarh, Delhi, Punjab, Jammu and Kashmir, Ladakh, Bihar, the Andaman and Nicobar Islands, Chhattisgarh, Karnataka, Jharkhand, Konkan, Goa, Madhya Pradesh, Maharashtra, Odisha, Telangana, West Bengal, and Sikkim during the next three to four days.

IMD said that heatwave conditions are expected over Telangana and Vidarbha tomorrow. Meanwhile, Delhi-NCR witnessed a sudden and intense change in weather conditions today, as a dust storm accompanied by strong winds swept across the National Capital Region.

**<><>ISHANI/1941 HRS**